# అపోలో యూనివర్శిటిలో కొత్త కోర్సులు

**చిత్తూరురూరల్, జూన్ 28 ప్రభాతవార్త:**



చిత్తూరు అపోలో యూనివర్శిటీలో 2025-26 విద్యాసంవత్సరం నుంచి నూతన కోర్సులను ప్రారంభిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతురాజు ఒక ప్రకటనలో తెలిపారు. బిటెక్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ( క్లౌడ్ కంప్యూటింగ్) ఎంఎస్‌సిలో మెడికల్ బయో టెక్నాలజీ, ఇమేజింగ్ టెక్నాలజీ, మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపిలో ప్రసూతిశాస్త్రం మరియు గైనకాలజీ, కమ్యూనిటీ రిహాబిలిటేషన్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అడ్మిషన్లు పొందుటకు ఇంటర్మీడియట్, తత్సమానమైన విద్యార్హత, మాస్టర్ ప్రోగ్రాంలకు గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసి వుండాలని తెలిపారు.